02ATP27_02ATP27.qxd 19-03-2025 PM 10:16 Page 1



## డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయండి సార్....

### చెత్త చెదారంతో నిండి ఉన్న డ్రైనేజీ కాల్వలు...

**కణేకల్లు, మార్చి 19 ప్రభాతవార్త:**



డ్రైనేజీలో పేరుకుపోయినా చెత్తాచెదారం..

మండల కేంద్రంలో ఎక్కడ చూసినా మురికి నీరుతో చెత్తాచెదారంతో దుర్గంధంతో నిండి పోయి డ్రైనేజీ కాల్వలు నుండి పుట్టుకొని వస్తున్న దోమలు, జ్వరంతో ప్రజలు అల్లాడి పోతున్నామని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తపరిచారు. కొన్ని రోజులుగా ఈ డ్రైనేజీ కాలువలో ఎక్కడ చూసినా దుర్గంధంతో నిండిపోయి ఉన్నాయి. మాల్యంకు వెళ్లే దారిలో ఉన్న వన్నయి జిన్నదగ్గర నుండి కప్ప గుంతల చివరి వరకు ఈ డ్రైనేజీ కాలువలు చెత్తా చెదారంతో మురికి నిండిపోయి దుర్గాంధంతో కంటితో చూడడానికి అసహ్యంగా నిండి పోయి ఉన్నాయి. వీటిని చూస్తు చూడనట్లు అధికారులు వెళుతున్నారని అక్కడున్న ప్రజలు తెలిపారు. ఆ దుర్గంధంతో ప్రజలందరూ దోమలతో అల్లాడిపోతున్నారు. అందులో నుంచి పుట్టుకుని వస్తున్న దోమల నుండి విషజ్వరాలు కూడా వస్తున్నాయని అక్కడున్న ప్రజలు తెలుపుతున్నారు. పగలే వీధిలైట్లు వెలుగుతున్న పట్టించుకునే నాథుడే లేడు, అస్తవ్యస్తంగా పంచాయితీ తయారైందని, ఒక స్కూల్లో మాస్టారు సరిగ్గా లేకపోతే ఆ స్కూల్ ఎలా చెడిపోతుందో ఒక ఇంట్లో తండ్రి సరిగ్గా లేకపోతే ఆ కుటుంబం ఎలా చెడిపోతుందో పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ నిర్లక్ష్యంగా ఉండే ఇలాగే ఉంటుందని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించి ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రాణాంతక వ్యాధులతో జాగ్రత్తగా ఉండండి

**రాయదుర్గం రూరల్, మార్చి 19 ప్రభాతవార్త:**



అవగాహన కల్పిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్

మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాదులకు మూల కారణమైన దోమలు పరిసరాల్లో పెరగకుండా వారానికి ఒకసారి డ్రైడే విధిగా పాటించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు. మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎండలు ఎక్కువుగా ఉన్నాయని, కాబట్టి వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు పుట్టకుండా నీటి తొట్టెలను డ్రమ్ములను వారానికి ఒకసారి శుభ్రం చేసుకుని పొడి బట్టతో తుడిచి ఆరుబెట్టుకోవాలన్నారు. వాటి మీద మూతలను బిగించుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలు, టైర్లు, ప్లాస్టిక్ గ్లాస్ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. కాలువలలో దోమల లార్వా లేకుండా వారానికి ఒకసారి వేస్టే ఆయిల్ వేసుకోవాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంనకు వెళ్లి చూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం శభాన, ఎంఎల్ఎచ్పీ ప్రమీల, ఆశ కార్యకర్త అరుణాబాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో రెవెన్యూ సమస్యలపరిష్కారానికి కృషిచేయండి

**రాయదుర్గం, మార్చి 19 ప్రభాతవార్త:**



డిప్యూటి తహసీల్దార్‌కు ఆర్జీలను సమర్పిస్తున్న తెదేపా నాయకులు

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ నెల 15వ తేదీన ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో రెవెన్యూ కు సంబంధించిన ఆర్జీలను వెంటనే పరిష్కారం చూపాలని తెదేపా పట్టణాధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పొరాళ్ల పురుషోత్తం, మాజీ వైస్ ఛైర్మెన్ గాజుల వెంకటేశులు తదితరులు డిప్యూటి తహసీల్దార్‌ను కోరారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాల యంలో ప్రజా దర్బార్‌లో వచ్చిన రెవెన్యూ సమస్యలను డిప్యూటి తహసీల్దార్‌కి అందించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అందించిన రెవెన్యూ సమస్యల పరిష్కారంకు సహకరించాలని, వెంటనే ఈ ఆర్జీలను పరిశీలించి సమస్యలను పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దాసరి సత్యనారాయణ, పైతోట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంతె కొండాపురంలో చలివేంద్రం ప్రారంభం

**బ్రహ్మసముద్రం మార్చి 19. ప్రభాతవార్త**



చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న దృశ్యం

మండలంలోని కోనాపురం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు సురేంద్రబాబు ఆదేశాల మేరకు మండల పార్టీ కన్వీనర్ శ్రీరాములు ఆదేశంతో స్థానిక సర్పంచ్ మల్లెల వనిత ఆధ్వర్యంలో కోనాపురం గ్రామంలో మంచి తాగునీరు చలివేంద్ర ఏర్పాటు చేశారు వేసవి దృష్ట్యా ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకూడదని చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ మల్లెల వనిత అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నందకిషోర్ ఈఓపిఆర్డి రంగనాయకులు, ఎక్స్ ఎంపీపీ మంజుల వనూరు స్వామి పంచాయతీ కార్యదర్శి అనిత క్లస్టర్ ఇంచార్జ్ అంకె ఓబులేష్ సచివాలయ సిబ్బంది సల్మా నిర్మల ముజాహిద్ తెలుగుదేశం కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నేపల్లిలో చలివేంద్రం ఏర్పాటు

**బ్రహ్మసముద్రం.మార్చి 19. ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ సురేంద్రబాబు గారి ఆదేశాల మేరకు, మండల పార్టీ కన్వీనర్ శ్రీరాములు సూచన మేరకు స్థానిక కన్నేపల్లి డీలర్ రాజేష్, ఉమేష్ గారి దాదృత్వంతోకన్నే పల్లి గ్రామము సచివాలయం ఆవరణంలో త్రాగునీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎలికేరి రామన్న గారు, సిరియన్న యాదవ్ గారు, గుడిపల్లి డీలర్ తిమ్మప్ప గారు, పంచాయితీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న దృశ్యం

## మున్సిపల్ వేలంలో నామమాత్రపు ఆదాయం

### మరో రెండు వాయిదా



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

**హిందూపురం మార్చి 19 ప్రభాతవార్త**

స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం కమిషనర్ సంఘం శ్రీనివాసులు నేతృత్వంలో మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే నాలుగు అంశాలకు వేలం ఏర్పాటుచేశారు. రెండుఅంశాలు వాయిదా పడగా మరో రెండింటికి జరిగిన వేలంలో మున్సిపాలిటీకి స్వల్ప ఆదాయం మాత్రమే వచ్చింది. పట్టణంలోని ప్రైవేట్ పరిగి బస్టాండ్ లో సుంకం వసూలు కోసం నిర్వహించిన వేలంలో సర్కారు నిర్ణయించిన కనీస ధర రూ. 19.20 లక్షల కాగా రూ. 21.75 లక్షలకు అన్సర్ అనే వ్యక్తి హెచ్చు పాట పాడి దక్కించుకున్నాడు. చిన్న పశువులు, వాటి తోళ్ల మార్కెట్ వేలం పాట ధర రూ. 6.99 లక్షలు నిర్ణయించగా అధికంగా రూ. 7.30 లక్షలకు పాడిన జబి తగ్గించుకున్నాడు. పెద్ద పశువులు, తోళ్ల మార్కెట్ కు వేలం కోసం ఎవరు దరఖాస్తు చేయకపోవడంతో వాయిదా పడింది. కాగా మున్సిపాలిటీ ఆదాయంలో అతి ముఖ్యమైన పట్టణంలో సుంకం వసూలుకు సంబంధించి ప్రభుత్వ ధర రూ. 42.18 లక్షలు కాగా దీనిని దక్కించుకునేందుకు వేలం పాటదారుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. నువ్వా నేనా అన్నట్టు అధిక ధరకు పాడుతుండడంతో దాదాపు గంటసేపు కొనసాగింది. రూ. 64.25 లక్షలకు చేరింది. ఊహించని రీతిలో ప్రభుత్వం నిర్ణయించిన మొత్తం కంటే రూ. 14 లక్షలు అధికంగా వేలం పాట సాగుతుండడంతో కమిషనర్ జోక్యం చేసుకొని వేలం నిలిపివేయించారు. పోటీపడి వేలంపాడడం కాదు అని.. అధిక ధరకు పాడినవారు నిర్ణయించిన ప్రకారం ప్రభుత్వానికి సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని లేనిచో సమస్యలు ఎదురవుతాయని వేలంపాట దారులను హెచ్చరించారు. అయినప్పటికీ ఎవరు వెనక్కు తగ్గకపోవడంతో మరోసారి కమిషనర్ స్పందించి ఈ అంశానికి సంబంధించి వేలంపాటను రద్దుచేసి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. వేలం నిర్వహించే తేదీని తదుపరి ప్రకటిస్తామని చెప్పారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్ల వల్లే కమిషనర్ వేలంపాటను అర్ధాంతరంగా వాయిదా వేశారని దరఖాస్తుదారులలో విమర్శలు వ్యక్తమయ్యాయి.

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం



ఫిర్యాదుల స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్

**హిందూపురం టౌన్ మార్చి 19 ప్రభాతవార్త**

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు నిర్వహించారు ఈ సందర్భంగా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యలపై నలభై మూడు అర్జీలు వచ్చాయి వచ్చిన అర్జీలు అన్ని పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, విద్యుత్‌శాఖ అధికారులు కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్య ఘర్ సోలార్ ఏర్పాటు

**హిందూపురం టౌన్ మార్చి 19 ప్రభాతవార్త**



సూర్య ఘర్ ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద హిందూపురంలోని వాసవి ధర్మశాల రోడ్డులో ఉన్న వాసవి ధర్మశాల సముదాయానికి 46 కిలో వాట్స్ సుమారు 20 లక్షల వ్యయంతో సూర్య ఘర్ సోలార్ ను బుధవారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నిర్వాహకులు పూజలు నిర్వహించి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జేపీకే రాము, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి రవీంద్రుడు, సుబ్రహ్మణ్యం, విద్యుత్‌శాఖ ఏ,డి, ఈనాగన్నఏ,ఈలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా ఫిర్యాదుల దినోత్సవం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పిఏ శ్రీనివాసరావు

**లేపాక్షి , మార్చి19 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన లేపాక్షి లోని స్థానిక వెలుగు కార్యాలయంలో టిడిపి కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పి ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఎండాకాలంలో గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా మండల పరిషత్ నిధులను వెచ్చించి ఎప్పటికప్పుడు సమస్య పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో నీటి సమస్య పరిష్కరించడం సర్పంచ్ తో పాటు పంచాయతీ కార్యదర్శి పై కూడా ఉందన్నారు. అదేవిధంగా హంద్రీనీవా నీరు మండల పరిధిలోని అన్ని చెరువులకు చేరే విధంగా నాయకులు, అధికారులు సమైక్యంగా కృషి చేయాలన్నారు. ప్రతి చెరువుకు ఐదు రోజులపాటు నీటిని వదులుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.. అదేవిధంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్, సిరివరం కిష్టప్ప, మారుతి ప్రసాద్, పులమతి అశ్వర్థ, వీరశేఖర్, ఎంపీడీవో నరసింహమూర్తి, డిటి కుమార్ స్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

**హిందూపురం టౌన్ మార్చి 19 ప్రభాతవార్త**

హిందూపురం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోడల్ కాలనీలో వ్యభిచారం జరుగుతోందన్న సమాచారం మేరకు మంగళవారం రాత్రి రెండవ పట్టణ సిఐ కరీం సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకొని తాసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు సిఐ తెలిపారు అయితే దాడులు జరిపిన వ్యభిచార గృహంలో మడకశిర లో విధులు నిర్వహించే ఓ కానిస్టేబుల్ ఉన్నాడు దీంతో సీఐ కరీం ఎందుకు ఇక్కడ ఉన్నావు అంటూ ఆరా తీయగా తాను సదరు మహిళకు డబ్బులు అప్పుగా వేరే వాళ్ళతో ఇప్పించానని డబ్బులు అడగడానికి ఇక్కడికి వచ్చానని సమాధానం ఇచ్చాడు పోలీసు విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మూడు నెలలుగా ఉపాధి కూలీలకు బిల్లులు రాక ఇబ్బందులు

**లేపాక్షి మార్చి19 ప్రభాతవార్త:**



ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలో ఉపాధి హామీ కూలీలకు దాదాపు మూడు నెలలుగా బిల్లులు రాకపోవడంతో కూలీలు పలు ఇబ్బందులకు గురవుతున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి శివప్ప ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మూడు నెలల పాటు ఉపాధి కూలీలకు డబ్బులు ఇవ్వకపోతే కుటుంబాలు ఎలా గడుస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ బిల్లులను కూలీల బ్యాంక్ ఖాతాలకు జమ చేయాలన్నారు. అదేవిధంగా ఎండలు రోజురోజుకు అధికమవుతున్నాయని ప్రతికూలి కి మజ్జిగ పంపిణీ చేయాలన్నారు. కూలీలకు నీడను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఐ ఉద్యమానికి సిద్ధమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, గౌతమ్ కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై కమీషనర్ ప్రత్యేక దృష్టి...!

### తనిఖీలు నిర్వహించి 230 కేజీల ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం...!



స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ కవర్లను డంపింగ్ యార్డ్ ట్రాక్టర్లో తరలిస్తున్న దృశ్యం

**ధర్మవరం,మార్చి 19 (ప్రభాతవార్త)**

ధర్మవరం పట్టణంలో వ్యాపారులు ప్రజలు ప్లాస్టిక్ కవర్ల వినియోగం అధికంగా నిర్వహిస్తుండడంతో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ప్లాస్టిక్ వినియోగం పై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా తమ శానిటేషన్ సిబ్బందిని పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు నిర్వహిస్తున్న షాపులపై దాడులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ ప్రమోద్ కుమార్ కు రాబడిన సమాచారం మేరకు శివరాంనగర్ లో సురేష్ కుమార్ అనే వ్యాపారి గోదాములో నిల్వ ఉన్న 230 కేజీల ప్లాస్టిక్ కవర్లను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్నట్టు శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్సన్, కేశవలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలో ప్లాస్టిక్ విక్రయాలు జరగకూడదని దాడులు నిర్వహిస్తున్నామని శానిటరీ ఇన్స్పెక్టర్లు తెలిపారు. ఇందులోభాగంగా శివరాంనగర్లో ఓ గోదాములో ప్లాస్టిక్ కవర్లు నిల్వఉన్నాయని సమాచారం రావడంతో దాడులు నిర్వహించి 230 ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని వాటిని డంపింగ్ యార్డ్ కు తరలించి అక్కడ డిస్పోజ్ చేయడం జరిగిందన్నారు.

## చెరువులో పడి యువకుడు మృతి.

**గోరంట్ల మార్చి 19 ప్రభాతవార్త**



మృతి చెందిన యువకుడు.

మండలంలోని వడిగేపల్లి పంచాయతీ పరిధిలోని బోయలపల్లి గ్రామాని కి చెందిన ఈశ్వర్ కుమారుడు గ్రామ సమీపంలోని చెరువులో పడి సుదర్శన్ (20)అనే యువకుడు మృత్యువాత పడ్డారు. అయితే మృతునికి మతిస్థిమితం లేక ఇలా జరిగిందని కుటుంబీకులు తెలుపుతున్నప్పటికీ శరీరంపై కొన్ని గాయాలు ఉండడంతో పలు అనుమానాలు రేకుతీస్తున్నాయి. గత సోమవారం మృతుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడని బుధవారం చెరువులో శవమైతెలాడని తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.

## ఆలదపల్లి గ్రామంలో త్రాగునీటి కోసం ప్రత్యేక బోరు

**అమరాపురం మార్చి 17ప్రభాతవార్త**



బోర్ వేస్తున్న దృశ్యం

మండల పరిధి లో ఆలదపల్లిగ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మడకశిర ఎమ్మెల్యే యం. ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లడంతో ప్రత్యేక చొరవతో బోర్లు వేసి దాహార్తిని తీర్చేందుకు కృషిచేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గణేష్ , నియోజక వర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు తారక్ మంజు,జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ లు పాండురంగప్ప,చంద్రప్ప,మాజీ ఎంపీటీసీ నరసింహప్పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు రామకృష్ణ, వడ్డేరమేష్, కుమార్,డీలర్ తిప్పేస్వామి,పీల్డ్ అసిస్టెంట్ ముద్దరాజు,దాసప్ప,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ కి ప్రత్యేక కృతజ్ఞతలను గ్రామ ప్రజలు నాయకులు తెలిపారు.



చేప పిల్లలను పంపిణీ చేసిన దృశ్యం.

## మత్స్యకారులను ఆదుకుంటాం. గుమ్మనూరు ఈశ్వర్

**గుత్తి , మార్చి 19 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు, మత్స్యకారులు ఆదుకునేందుకై ప్రభుత్వం తగు చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. స్థానిక చెరువులో బుధవారం మత్స్యకారులకు చేపల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 36వేల చేపల పిల్లలని చెరువులో వదిలారు.. అంతకుమునుపు గంగమ్మ పూజ గావించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుత్తిలో పరీక్ష కేంద్రాల తనిఖీ.

**గుత్తి , మార్చి 19 ప్రభాతవార్త**

పట్టణంలో బుధవారం జరిగిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఎమ్మార్వో ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్, అధికారులు తనిఖీ చేశారు. 1566 విద్యార్థులకు గాను, 1535, మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ రవి నాయక్ తెలిపారు.

పరీక్ష కేంద్రాలు తనిఖీ చేస్తున్న దృశ్యం. →



## ఘనంగా ముగిసిన శ్రీపెద్దమ్మతల్లి ఊరు జాతర

**బెలుగుప్ప, మార్చి 19 ప్రభాతవార్త**



శ్రీపెద్దమ్మతల్లి మూల విరాట్

మండల పరిధిలో కాలువపల్లి గ్రామంలో ఘనంగా ముగిసిన శ్రీ పెద్దమ్మతల్లి ఊరి దేవర జాతర. ఈ జాతరకు గ్రామ పెద్దలు, భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మంగళవారం రాత్రి 12 గంటలకు జంతుబలిదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయాన్నే ఆ గ్రామ ప్రజలు పెద్దమ్మతల్లికి బందువులు భక్తులు పొట్టేళ్ల బలిదానం కూడా నిర్వహించారు. గ్రామంలో గ్రామ దేవతకు అధిక సంఖ్యలో దర్శించడానికి భక్తులు పాల్గొన్నారు. అందులోభాగంగా సర్పంచు పెద్దన్న, కార్యనిర్వాహుడు పురుషోత్తంరెడ్డి, ఆ గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా బెలుగుప్ప సబ్ఇన్స్పెక్టర్ శివ, ఏఎస్ఐ రామదాసు, ట్రైనీ డిఎస్పీ అష్రఫ్అలీ, గట్టి బందోబస్తుతో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పలువురు పాల్గొన్నారు.



పెద్దమ్మతల్లి దేవాలయం

## 23న ఉచిత కంటి, గుండె ఆపరేషన్లు, గొంతు, చెవి మెగా వైద్య శిబిరం

### - దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు మీనుగ గోపాల్



డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్

**ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త**

దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాన్నం 1 గంట వరకు ఉరవకొండ పట్టణంలోని గుంతకల్లు రోడ్డులోగల ఆర్డీటీ రీజినల్ కార్యాలయంలో ఉచిత కంటి, గుండె ఆపరేషన్లు, గొంతు, చెవి మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని సమితి వ్యవస్థాపకులు మీనుగ గోపాల్ తెలిపారు. బుధవారం ఆయన సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.సాకే రమేష్‌తో కలిసి విలేఖరులతో మాట్లాడారు. శాంతిరామ్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించే వైద్య శిబిరంలో కంటి సంబంధిత సమస్యలకు వైద్య నిపుణులచే ఉచితంగా కంటి పరీక్షలు జరుగుతాయని, కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని అదేరోజు నంద్యాలలోని శాంతిరామ్ ఆసుపత్రికి తరలించి ఆపరేషన్లు చేసి కళ్ళలో అత్యాధునిక లెన్సులు అమర్చడం జరుగుతుందన్నారు. కంటి ఆపరేషన్లకు వచ్చే వారు ఆధార్ కార్డు, 2 పాస్‌పోర్టు సైజ్ కలర్ ఫోటోలు, ఆరోగ్యశ్రీ కార్డు, మొబైల్ ఫోన్ నంబర్, తెల్లరేషన్ కార్డు తీసుకురావాలని కోరారు. శిబిరంలో గుండెకు సంబంధించి ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, లిపిడ్ ప్రొఫైల్, ఇ.సి.జి, 2డి ఎకో, టి.యం.టి పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. శిబిరానికి ఆప్టోమెట్రిస్ట్ కె.సురేష్‌బాబు వ్యవహరిస్తారని ఇతర వివరాలకు మొబైల్ నంబర్లు 93477 15275, 70130 34211కు సంప్రదించాలని మీనుగ గోపాల్ కోరారు.

## నేడు డివిజనల్ స్థాయి శిక్షణా కార్యక్రమం

### - వ్యవసాయశాఖ ఉరవకొండ ఏడీ పద్మజ

**ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త**

వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లోని 4 మండలాల ఏఈవోలు, రైతు భరోసా కేంద్రాల సిబ్బందికు కెపాసిటీ బిడ్డింగ్ అనే అంశంపై శిక్షణా కార్యక్రమం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు (నేడు) నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ సహాయ సంచాలకులు పద్మజ బుధవారం తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ మద్దిలేటి, జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ, డీఆర్‌సీ సిబ్బంది హాజరై శిక్షణ ఇస్తారన్నారు. ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, గుంతకల్లు మండలాల్లోని మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రాల వ్యవసాయ సిబ్బంది పాల్గొనాలని కోరారు.

## పదవ తరగతి పరీక్షకు 28 విద్యార్థుల గైర్హాజరు

### - సజావుగా కొనసాగిన హిందీ పరీక్ష

**ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త**

పదవ తరగతి పరీక్షల్లో భాగంగా బుధవారం జరిగిన సెకెండ్ లాంగ్వేజ్ హిందీ పరీక్షకు 28 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప తెలిపారు. సెకెండ్ లాంగ్వేజ్ హిందీ పరీక్షకు 5 సెంటర్లకుగాను 1,074 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 28 మంది గైర్హాజరుకాగా 1,046 మంది హాజరయ్యారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65072) 250 మంది విద్యార్థులకుగాను ఏడుగురు గైర్హాజరుకాగా 243 మంది హాజరయ్యారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65073) 242 మంది విద్యార్థులకుగాను 5 మంది గైర్హాజరుకాగా 237 మంది హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65074) 176 మంది విద్యార్థులకుగాను 8 మంది గైర్హాజరుకాగా 168 మంది హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పరీక్షా కేంద్రంలో (కోడ్: 65075) 178 మంది విద్యార్థులకుగాను ఒకరు గైర్హాజరుకాగా 177 మంది హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65076) 228 మందికిగాను ఏడుగురు గైర్హాజరుకాగా 221 మంది హాజరయ్యారని వివరించారు.

## ప్రశాంతంగా పదవ తరగతి హిందీ పరీక్ష

**కొత్తచెరువు మార్చి 19 ప్రభాతవార్త.**

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా రెండవ రోజు జరిగిన హిందీ పరీక్ష జిల్లాలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిఇఓ జి కృష్ణప్ప తెలిపారు సత్య సాయి జిల్లాలో104 పరీక్ష కేంద్రాల్లో రెగ్యులర్ మరియు ప్రైవేట్ విద్యార్థులు 21271 మంది విద్యార్థులు గాను21130 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు మొత్తం 141 మంది విద్యార్థులు హిందీ పరీక్షకు గైరహాజరయ్యారు పరీక్ష హాజర నమోదు శాతం 99.34నమోదు కావడం జరిగింది అలాగే జిల్లాలో ఓపెన్ స్కూల్ ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది ఓపెన్ స్కూల్ పరీక్ష జిల్లాలో 11 సెంటర్లో మొత్తం విద్యార్థులు547 గాను448 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు 99 మంది విద్యార్థులు గైరహాజరయ్యారు హాజరు నమోదు శాతం 81.90 నమోదు అయిందినీ ఏసి లాజర్ తెలిపారు.

03ATP19_03ATP19.qxd 19-03-2025 PM 11:07 Page 1



## దళితుల భూములను దేవుడు పేరుతో కబ్జా చేశారు

### - ఎస్సీలకు భూములు దక్కేవరకు పోరాటం - సాకే హరి

రాప్తాడు, మార్చి 19 ప్రభాతవార్త

దళితుల భూములను దేవుడి పేరుతో కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే.హరి మండిప డ్డారు. బుధవారం రాప్తాడు మండల పరిధిలోని హంపాపురం గ్రామ దళితుల భూములను మౌనగిరి క్షేత్రం పేరుతో దర్జాగా కబ్జా చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని రాప్తాడు తహసిల్దార్ విజయ కుమారి బాధితులతో కలిసి సాకే.హరి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. హంపాపురం గ్రామం పొలం సర్వేనెంబర్ 3814లో 4.23 ఎకరాల ప్రభుత్వ భూమిని దళితనారాయణస్వామికి డి పట్టా ఇచ్చారన్నారు. అయితే మౌనగిరి క్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణమని పూజారి ఈశ్వరయ్య దాదాపు 70 ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పనంగా ఆక్రమించుకోవడం దారుణమన్నారు. ఇప్పటికే నారాయణస్వామి, రామకృష్ణ, ఆంజనేయులు, గంగమ్మ, వెంకటేశు, ఈశ్వర్‌రెడ్డిలతోపాటు పేదల భూముల ను ఆక్రమించుకొని బాధితుల్ని బెదిరించడం సరికాదన్నారు. ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి ప్రభుత్వం ఎంత భూమి కేటాయించారు, పూజారి ఈశ్వరయ్య ఎవరితో ఎటువంటి భూములు కొన్నాడన్న విషయంపై తహసీల్దార్ విచారణ జరపాలన్నారు. ఎక్కడి నుంచో గుడికి వచ్చే భక్తుల పేరు మీద ప్రభుత్వ భూ మి పట్టా పాస్ పుస్తకాలు, ఆన్ లైన్ నమోదు ఎలా చేస్తారని తహసీల్దార్‌ను ప్రశ్నిస్తే సమాధా నం లేదన్నా రు. అక్ర మంగా డి పట్టా పొందిన కరుణమ్మపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కిం ద కేసు నమోదు చేస్తూ వెనక ఉండి ప్రోత్స హించిన వారిపై చట్టప రమైన చర్యలు చేపట్టాల న్నా రు. గ్రామంలో పుట్టి పెరిగిన దళితుల భూములను దౌర్జన్య ంగా భయపె ట్టి ఆక్రమిం చుకు ంటే ఎవరు నోరు మెదపక పోవడం సిగ్గుచేటన్నారు. అనేక చోట్ల వివిధ రకాల దళిత, గిరిజనుల భూములపై కన్నేసి చివరకు దేవుడి పేరుతో కూడా కబ్జా చేయడం దుర్మార్గ మన్నారు. ఇప్పటికైనా ఆక్రమించుకున్న దళితుల భూములను వదిలి వేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున దళిత గిరిజనులతో కలసి ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న, ఎస్సీ, ఎస్టీ రైట్స్ ఫోరం మీనుగ రామాంజనేయులు, ఎమ్మెస్ఎఫ్ నాగేష్, ఎస్సీ ,ఎస్టీ, జేఏసీ వెంకటేష్, గోపాల్, భూ బాధితులు లింగనపల్లి ఆంజనేయులు, నారాయణ స్వామి, ప్రసాదు, శివ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దారుతో మాట్లాడుతున్న సాకే హరి

## 'అనంత'లో వచ్చే నెల 8న నిర్వహించే ఉద్యాన రైతు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

అనంతపురం మార్చి 19 ప్రభాతవార్త

ఉద్యాన రైతు రా ష్ట్ర సదస్సు అనంతపురం నగరంలో వచ్చే నెల 8న నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై జయప్ర దం చేయాలని సిపిఐ, అనుబంధ రైతుసంఘం విజ్ఞప్తి చేసింది. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఈ సదస్సు నిర్వహణపై ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, రైతు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కాటమయ్య, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెన్నప్ప, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెస్) 30వ జాతీయ మహా సభలు వచ్చే నెల 15,16,17 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్న ంలో నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఇందులో భాగంగా 8న అనంతపురంలో రాష్ట్ర సదస్సు ను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా ప్రకటించిందని, కరువు పీడిత ప్రాంతంగా వున్న ఉమ్మడి అనంతపురం జిల్లాలో మామిడి, అరటి, కూరగాయలు, పూలు తదితర పంట లకు కేంద్రంగా వుందన్నారు. అయితే కష్టపడి అరకొరక సాగు చేసుకుం టున్న రైతులకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్ల తీవ్ర నష్టాలు గురౌతున్నారన్నారు. 90శాతం వరకు సబ్సిడితో మైక్రో ఇరిగే షన్ పథకాలు అందించేం దుకు ప్రభుత్వం ప్రోత్స హిస్తున్న కరు వు సీమలో జలసిరి పథకం ద్వారా అవసరమైన రైతులం దరికీ 800 అడుగుల వరకు ఉచి తంగా బోర్లు వేయాలని వా రు డిమాండ్ చేశారు. రైతు సేవా కేంద్రాలకు అనుబంధంగా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణాలు చేపటా ్టలని, ఉద్యా న పంటలు వేసుకు నేందుకు భూసార పరీక్షలు , బోరుబావి వున్నవాళ్లకు నీటిసార పరీక్షలు నిర్వహించి ఉచిత పత్రాలు అందించాల న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యాన రైతులు ఈ సదస్సుకు హాజరై రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పలు తీర్మాణాలు చేసి జాతీయ సభకు సమర్పించడం చేస్తామన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు వన్నారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, రామకృష్ణ, నారాయ ణస్వామి, బండి రామకృష్ణ, వెంకట్రాముడు,సనప రామకృష్ణ, టి.రామాంజనేయులు, రాము, అంజి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కాటమయ్య, హాజరైన నాయకులు

## నాటుసారా తయారీ చేసినా, అమ్మినా కఠిన చర్యలు

### - జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

శింగనమల, మార్చి 19 ప్రభాతవార్త

నాటుసాయి సంపూర్ణ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవోదయ 2.0లో భాగంగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య సమక్షంలో బుధవారం నాటుసారా నిర్మూలనలో భాగంగా మండల పరిధిలోని నాగలగుడ్డం తాండాలో నవోదయం 2.0 కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరి ంటెండె ంట్ రామ్మోహన్‌రెడ్డి, బుక్కరాయసముద్రం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ నాగసునిత రాణి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహిళా పోలీస్ గ్రామ సర్పంచు ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు. ఈసందర్భంగా డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, సూపరింటె ండెంట్ రామ్మోహన్‌రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ.. ఎవరైనా నాటుసారా తయారు చేసినా, అమ్మినా, రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల చేత 2.0 ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నవోదయం ప్రచార రథాన్ని నాగలగుడ్డం తాండా లో కెకె తాండా, నార్పల మండల ంలోని గూగూడు గ్రామంలో వీధి వీధినా తిప్పి డప్పు కళాకారుల చేత అవగాహన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రంలో హెడ్ కానిస్టేబుల్ షఫి, కానిస్టేబుళ్లు గిరీష్‌కుమార్, రంగనా యకులు, జీలాన్, రాధమ్మ, కోమల తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## హౌసింగ్ లబ్దిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందించండి

### - వార్డు అమినిటీలు లబ్దిదారులకు అవగాహన కల్పించి త్వరితగతిన ఇళ్లు పూర్తి చేయించాలి

### - హౌసింగ్ సమీక్షాసమావేశంలో కమిషనర్ బాలస్వామి

అనంతపురం మార్చి 19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం బిసి,ఎస్సీ,ఎస్టీ కులాల హౌసింగ్ లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవడానికి అదనంగా అందిస్తున్న ఆర్థిక సహాయంను సద్వినియోగం చేసుకుని త్వరితగతిన ఇళ్లనిర్మాణం పూర్తి చేయించాలని వార్డు అమినిటీలు, సెక్రటరీలకు కమిషనర్ బాలస్వామి సూచించారు. బుధవారం నగరపాలక సంస్థలోని ఆయన ఛాంబర్‌లో హౌసింగ్ డిఈ లక్ష్మినారాయణమ్మ, ఏఈ రాజేష్‌ల సమక్షంలో అమినిటీలు, సెక్రటరీలతో ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల కోసం అందజేస్తున్న అదనపు ఆర్థిక సహాయం, వాటి నిర్మాణాలు ఏ దశకు చేరుకున్నాయని, లబ్ధిదారులకు ఈ ఆర్థిక సహాయంపై అవగాహన కల్పించి త్వరగా ఇళ్లు పూర్తి చేసుకోవడానికి తీసుకోవాల్సి న చర్యలు తదితర అంశాలపై అవగాహన సమీక్షా సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో పూర్తి కాకుండా వున్నటువంటి లబ్ధిదారులను గుర్తించి 2535 మంది బిసి, ఎస్సీ,ఎస్టీలకు రూ.50 వేలు, రూ.75వేలు అదనంగా ఆర్థిక సహాయం అందిస్తోందని, కావున ఆయా వార్డు అమినిటీ లు, సెక్రటరీలు లబ్ధిదారుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించి త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా చైతన్యం చేయాలన్నారు.



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ బాలస్వామి

## తరిమెల బైపాస్ కెనాల్ మరమ్మతులకు నిధులు విడుదల చేయండి

### - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణ స్వామి

శింగనమల, మార్చి 19 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా సాగు, తాగునీటికి ప్రజలకు ఇబ్బంది కాకుండా ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని మండల పరిధిలోని తరిమెల బైపాస్ కెనాల్ కాలువ మరమ్మత్తులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని సిపిఐ జిల్లా సమాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి డిమాండ్ చేశారు. బుధవారం మండలపరిధిలోని తరిమెల గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. తరిమెల బైపాస్ కాలువ మరమ్మత్తులు చేస్తే తరిమెల, కల్లుమడి గ్రామాలతోపాటు దాదాపు 30 గ్రామాల్లో తాగునీటికి, సాగునీటికి ఇబ్బంది లేకుండా బోరు బావుల్లో ఊట జలాలు పుష్కలంగా ఉంటాయ న్నారు. అనంతరం సిపిఐ నూతన గ్రామ కమిటీ శాఖ కార్యదర్శిగా వెంకటేశ్వర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా రాజశేఖర్, దొడ్డెన్న, 9 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మధు యాదవ్, చేనేత మధు, చికెన్ బాషా, వెంకటేశ్వర్‌రెడ్డి, మసూద్‌వలి, బాషా, రామాంజి, దుబ్బన్న, శ్రీనివాసులు, ఈశ్వర మ్మ, పార్వతమ్మ, అల్లా బి, ఆదెన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

## ఆంధ్రప్రదేశ్‌కు ఎన్డీఏ ప్రభుత్వం షాక్..

### రాయలసీమ ఎత్తిపోతలకు బ్రేక్! కె.వి రమణ వెల్లడి

అనంతపురం, మార్చి 19, (ప్రభాతవార్త బ్యూరో)

ప్రధాని మోదీ రాయలసీమ ఎత్తిపోతల పథకానికి బ్రేక్ వేసి ఆంధ్రప్రదేశ్ కు భారీ షాక్ ఇచ్చారని ,రాయలసీమ ఎత్తిపోతలకు పర్యావరణ అనుమతులు నిరాకరించడం ద్వారా నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, వైయస్సార్ కడప, కర్నూల్, అనంతపురం జిల్లాలు ఎడారిగా మారే ప్రమాదం ఉందని, ఈ పరిణామం వల్ల ఇక్కడి ప్రజలు లబోదిబోమంటున్నారని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కేవీ రమణ బుధవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం తమ రాజకీయ లబ్ధి కోసం ఎటువంటి అర్హతలు లేకున్నా అప్పర్ బద్ర ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి, పనులు శరవేగంగా జరిగిందన్నారు.అది గమనించిన గత వైసిపి ప్రభుత్వం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 80 వేల క్యూసెక్కులకు పెంచే కార్యక్రమం ద్వారా రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది అని ఆయన గుర్తు చేశారు. దీనికి అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి పర్యా వరణ అనుమతులు రాకుండా కేంద్రం దగ్గర ఫిర్యాదు చేసి, పనులను నిలబెట్టే ప్రయత్నం చేశారు అని ఆయన ఆరోపించారు. నేడు మనకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా హక్కుగా కేటాయించిన 44 000 క్యూసెక్కుల నీటిని వాడుకుంటున్నామని ఈఏ సి ఎదుట కూటమి ప్రభుత్వం వాదించలేక పోవడం ద్వారా రాయలసీమ ఎత్తిపోతల పనులు ఆపివేయ మని పర్యావరణ శాఖ ఆదేశాలు ఇచ్చింది ఆయన వెల్లడించారు.శ్రీశైలంలో 800 అడుగుల లోనే విద్యు త్ పేరు మీదుగా తెలంగాణ నీటిని కిందికి వదిలేస్తున్నది 800 అడుగుల నుంచే పాలమూరు రంగా రెడ్డి, దిండి అక్రమ ప్రాజెక్టులకు నీళ్ల మళ్లిస్తున్నది, వీటిని ఆపివేయమని ఎన్జీటి ఉత్తర్వులు ఇచ్చి నా తెలంగాణ ప్రభుత్వం 900 కోట్లతో శరవేగంగా పనులు జరుపుతున్నది అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో అయినా కూటమి ప్రభుత్వం నోరు మెదపడం లేదు అన్నారు. శ్రీశైలంలో 880అడుగులు ఉంటే తప్ప పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించలేని పరిస్థితి,అందుకే గత వైసిపి ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది అని ఆయన వెల్లడించారు.



కె.వి రమణ

## ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉండండి

### - శింగనమల వైసిపి నేతలకు భరోసా ఇచ్చిన వైఎస్.జగన్

శింగనమల, మార్చి 19 ప్రభాతవార్త

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వైఎస్.జగన్ మోహ న్‌రెడ్డిని శింగనమల మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులను, మాజీ సీఎం జగన్‌కు ఆలూరు సాంబశివారెడ్డి పరిచయం చేశారు. శింగనమల మండల కేంద్రానికి చెందిన వైసిపి నేతలు వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడాలని, కార్యకర్తలకు తోడుగా అండగా నిలవాలని సూచించారు. వైఎస్.జగన్‌ను కలిసిన వారిలో మండల కోఆప్షన్ సభ్యులు అలీబాషా, మాజీ యూత్ కన్వీనర్ జల్లి శ్రీనివాస్ యాదవ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు బెస్త వెంకటనారాయణ, జిల్లాయువజన విభాగ కార్యదర్శి కొప్పెర్ల నాగవర్ధన్‌రెడ్డి, మాజీ యూత్ కన్వీనర్ దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, మహ్మద్ రఫి, మైనార్టీ నాయకులు బంకు ఫకృద్దీన్, అబ్దుల్లా, దాదు తదితరులు ఉన్నారు.



వైఎస్.జగన్‌ను కలిసిన శింగమల వైసిపి నేతలు

## రేషన్ కార్డు ఈకెవైసి విధానం వాయిదా వేయాలి

### - సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి

అనంతపురం అర్బన్, మార్చి 19 ప్రభాతవార్త

రేషన్ కార్డులోని కుటుంబ సభ్యులతో ఈకెవైసి చేసే విధానం కొన్ని రోజులు వాయిదా వేయాలని సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి టిడిపి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడు తూ..రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో టిడిపి కూటమి ప్రభుత్వం రేషన్ కార్డు ఈకెవైసి నిర్వహిస్తోందన్నారు. రేషన్‌షాపుల వద్ద కుటుంబ సభ్యులంతా క్యూ లైన్‌లో నిలబడి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఈకెవైసి మార్చి 20వ తేదిలోగా చేసుకోవాలంటూ ప్రభుత్వం గడువు విధించడంతో రేషన్‌కార్డు దారుల్లో ఆందోళన నెలకొందన్నారు. పరీక్ష ల నేపథ్యంలో తమ పిల్లలు ఇతర ప్రాంతాల్లో కళాశాలలు, పాఠశాలల్లో ఉండి చదువుతున్న నేపథ్యంలో గడువు లోగా ఈకెవైసి చేయించుకోవడానికి ఎలాంటి ఆస్కారం లేదన్నారు. ఈకెవైసికి సిపిఎం వ్యతిరేకం కాదన్నారు. అయితే కొన్ని రోజులు వాయిదా వేస్తే బాగుంటుందన్నారు. పరీక్షలన్ని పూర్తయ్యే దశకు వచ్చాయని, కావున ప్రభుత్వం గమనించి రేషన్ కార్డుకు ఈకెవైసి ప్రక్రియ కొన్ని రోజులు వాయిదా వేయాలని, లేని పక్షంలో గడువు ఎక్కువ రోజులు పెంచాలని కోరారు. లేని పక్షంలో ప్రజల నుంచి ఆందోళనలు తప్పదని హెచ్చరించారు.



సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి

## ఓటమిపై అధైర్యపడకుండా భవిష్యత్తుపై దృష్టిని కేంద్రీకరించండి

### - కార్యకర్తలకు అండగా ఉంటూ వారిలో మనోస్థైర్యాన్ని నింపండి - వైసీపీ శ్రేణులకు జగన్మోహన్‌రెడ్డి దిశానిర్దేశం

### - జగన్మోహన్‌రెడ్డిని కలిసిన చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి

పామిడి, మార్చి 19 ప్రభాతవార్త

భవిష్యత్తుపై దృష్టిని కేంద్రీకరించి పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి బుధవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఆపార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని కలిసి సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఓటమికి గల కారణాలు ప్రస్తుత జిల్లాలో రాజకీయ పరిస్థితులపై వివరించారు.

సంపద సృష్టిస్తాం.. అన్నివర్గాల ఆర్థికాభివృద్ధిని సాధిస్తాం.. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఎన్నికల్లో అనేక హామీలను గుప్పించి అధికారాన్ని చేపట్టిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికొదిలిందని ఫలితంగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారై ప్రజలు జీవించే హక్కును కోల్పోతున్నాని ధ్వజ మెత్తారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమే అని మీరంతా కార్యకర్తలకు అండగా ఉంటూనే వారిలో మనోసైర్యాన్ని నింపాలని సూచించారు. మన (వైసీపీ) ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించా లని జగన్మో హన్‌రెడ్డి ఆదేశిం చటం జరిగిందని చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి వెల్లడించారు.



,వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని కలిసిన చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి.

## పారిశుధ్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### - శానిటరీ ఇన్‌స్పెక్టర్లను హెచ్చరించిన కమిషనర్ బాలస్వామి

అనంతపురం మార్చి 19 ప్రభాతవార్త

నగరంలో సంపూర్ణ పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటానని నగరపాలక సంస్థ కమిషనర్ బి.బాలస్వామి హెచ్చరించారు. బుధవారం సాధారణ పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా ప్రధాన రహదారుల కూడళ్లు, ఆదిమూర్తినగర్, గుల్జార్‌పే ట,రేల్వేఫీడర్‌రోడ్డు, వేణుగోపాల్ నగర్, తాడిపత్రి బస్టాండు, గాంధీబజార్, ఉమానగర్‌తో పాటు పలు ప్రాంతాలను ఆయన పర్యటించాడు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో వున్న చెత్తకుప్పలను ఉదయాన్నే ఎత్తివేయాలన్నారు. అలాగే పాతవూరు మటన్ మార్కెట్ వద్ద చెత్తచెదారం కాలువల్లో నిండిపోవడంతో పాటు ప్లాస్టిక్ బాటిళ్లు, ప్లాస్టిక్ సంచులు వంటి వాటిని గుర్తించిన కమిషనర్ తక్షణం శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులను మందలించి దగ్గరుండి చెత్తను కార్మికులతో తీయించారు. ఇంటి ంటి చెత్తసేక రణ, వసూళ్లపై సంబంధిత శానిటేషన్ సెక్రటరీలతో ఆరా తీశారు. అనంతరం గుత్తిరోడ్డు సర్కిల్‌లో వున్న అన్నా క్యాంటీన్‌లో టిఫిన్ ఏర్పాట్లు పరిశీలించి, పరిసరప్రాంతం నిరంతరం పరిశుభ్రంగా వుండేలా చూడాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు సూచించారు.



పారిశుధ్ధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్న కమిషనర్

## లాంగ్వేజ్ ఫెస్టివల్స్ నిర్వహించి, సైన్స్ అండ్ మాథ్స్ క్లబ్స్ ఏర్పాటు చేయాలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 19 ప్రభాతవార్త

స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష వారి ఉత్తర్వుల మేరకు 364 సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలల్లో లాంగ్వేజ్ ఫెస్టివల్స్ నిర్వహించాల్సి ఉంది. అలాగే 198 సెకండరీ, 325 ఎలిమెంటరీ పాఠశాలల్లో సైన్స్ అండ్ మాథ్స్ క్లబ్స్ ఏర్పాటు చేయవలసి ఉంది. ఇందు కొరకు మండల విద్యాధికారులకు నిధులు విడుదల చేయడం జరిగిందని డిఇఓ ఎం.ప్రసాద్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

లాంగ్వేజ్ ఫెస్టివల్స్ కొరకు 364 సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలలకు ఒక్కొక్క పాఠశాలకు రూ.500చొప్పున రూ.1,82,000, అలాగే 198 సెకండరీ పాఠశాలల్లో సైన్స్, మాథ్స్ క్లబ్స్ ఏర్పాటు చేయడానికి ఒక్కో పాఠశాలకు రూ.1000చొప్పున రూ.1,98,000 విడుదల చేయడం జరిగిందన్నారు. అలాగే 325 ఎలిమెంటరీ పాఠశాలల్లో సైన్స్, మ్యాథ్స్ క్లబ్స్ ఏర్పాటు చేయడానికి ఒక్కో పాఠశాలకు రూ.1000 చొప్పున రూ.3,25,000 మండల విద్యాధికారులకు విడుదల చేయడం జరిగిందన్నారు. ఏ పాఠశాలకు ఎంత మొత్తాన్ని మంజూరు చేసింది లిస్టును ఎంఈఓలకు, హెచ్‌ఎంలకు పంపడం జరిగిందన్నారు. ఆయా పాఠశాలలకు కేటాయించిన మొత్తాన్ని వెంటనే విడుదల చేయవలసిందిగా ఎంఈఓలకు సూచించారు. నిధులు మంజూరైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లాంగ్వేజ్ ఫెస్టివల్స్ నిర్వహించి, సైన్స్ అండ్ మాథ్స్ క్లబ్స్ ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.

## శారదా 'మున్సిపల్' పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్ బాలస్వామి



పరీక్షాకేంద్రం వద్ద ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న కమిషనర్

అనంతపురం, మార్చి 19 ప్రభాతవార్త

నగరంలోని ఒకటవ రోడ్డులో వున్న శారదా మున్సిపల్ హై స్కూల్‌లో పదవతరగతి పరీక్షా కేంద్రాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ బి.బాలస్వామి పర్య వేక్షించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిబంధనలు తప్పకుండా పాటించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ చెన్నకేశవులు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ సత్యప్రసాద్‌కు కమిషనర్ సూచించారు.

## మార్చి 21న అనంతలో పప్పూరు రామాచార్యులు గారి 53 వర్ధంతి కార్యక్రమం

అనంతపురం, మార్చి 19, (ప్రభాతవార్త బ్యూరో)

స్వాతంత్ర్య సమరయోధుడు, శ్రీ సాధన పత్రిక సంపాదకుడు, సహకార గ్రంథాలయ ఉద్యమాల నేత, అనంతపురం పురపాలక సంఘ అధ్యక్షులు, శాసనసభ్యులు, శ్రీబాగ్ వడంబడికలో రాయలసీమ నుండి ప్రాతినిధ్యం వహించిన ప్రముఖులు. తన రచనల ద్వారా సమాజాన్ని జాగృత పరిచిన రాయలసీమ వైతాళికుడు పప్పూరు రామాచార్యులు 53వ వర్ధంతి సందర్భంగా మాన్యశ్రీ పప్పూరు రామాచార్యులు స్మారక కమిటీ ఆధ్వర్యంలో మార్చి 21 ,శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా జడ్జి బంగ్లా ఎదురుగా ఉన్న పప్పూరు రామాచార్యులు విగ్రహానికి పుష్ప మాలలంకరణ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు.

అలాగే అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం సలీం , డిప్యూటీ మేయర్లు, పప్పూరు రామా చార్యులు గారి కుటుంబ సభ్యులు, అభిమానులు, సాహితీవేత్తలు హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని అందరూ కలిసి జయప్రదం చేయాలని పప్పూరు రామా చార్యులు కి ఘనంగా నివాళులు అర్పించాలని స్మారక కమిటీ నిర్వాహకులు హెచ్ నాగ లింగయ్య, ఆచార్య జి బాలసుబ్రమణ్యం, డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడడ్డికి ఆహ్వానం

అనంతపురం, మార్చి 19 ప్రభాతవార్త బ్యూరో

యాడికిలో శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్స వాలను విజయవంతం చేసినందుకు తాడిపత్రి మున్సి పల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డికి ఆలయ కమిటీ మెంబర్లు స్వామి వారి చిత్రపటం అందజేసి, శాలువాతో సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో వేలూరు రంగయ్య, రుద్రమనాయుడు, సుబ్రహ్మణ్యం, బంగారు బాలరాజు, రాజశేఖర్, ఆదినారాయణ, తంద్రా విక్రమ్, గండికోటలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



జెసి ప్రభాకర్‌రెడ్డికి స్వామివారి చిత్రపటాన్ని బహుకరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

## ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులుగా బండారు కుళ్లాయప్ప

శింగనమల, మార్చి 19 ప్రభాతవార్త

జిల్లా డివిజనల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులుగా బండారు కుళ్లాయప్ప ఎంపికయ్యా రు. బుధవారం ఆర్డిఓ కేశవనా యుడు బండారు కుళ్లాయప్పకు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా బండారు కుళ్లాయ ప్ప మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు సేవ చేయడానికి అవకాశం ఇచ్చిన ఆర్డిఓ కేశవనాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తానని ఆయన తెలిపారు.



నియామక పత్రం అందుకుంటున్న బండారు కుళ్లాయప్ప

## కుట్టుమిషన్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

### - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, మార్చి 19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం బిసి, ఇబిసి, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, కాపు కులాల మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి పూర్తి అయిన తర్వాత కుట్టు మిషన్ ఉచితంగా ఇస్తున్నట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. కావున పైన తెలిపిన మహిళలందరూ దరఖాస్తు ఈ నెల 22వ తేదిలోపు సంబంధిత సచివాలయం, ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మహిళల వయస్సు 18 నుంచి 50 సంవత్సరాలు ఉండాలన్నారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కులం సర్టిఫికెట్ తీసుకుని రావాలని ఆయన తెలిపారు. కావున, మహిళలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఎంపిడిఓ భాస్కర్

## జీవ వైవిద్య పంటలపై రైతులకు అవగాహన

శింగనమల, మార్చి 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని సోదనపల్లి యూనిట్ పెద్ద మట్ల గొంది గ్రామంలో సిటిఎల్ఓ, డిపిఎం వి.లక్ష్మనాయక్ ఆదేశాల మేరకు రైతు ఓబులేసు పొలంలో జీవ వైవిద్య పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆరు రకాల ప్రధాన పంటలు, 20 రకాల జీవ వైవిద్య పంటల విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి ఘన జీవాంమృతంతోపాటు విత్తడం చేశారు. పిఎండిఎస్ వల్ల ఉపయోగాలు, భూమిలో ఉన్న అన్నిరకాల పోషకాల గురించి తెలిపారు. 50 శాతం కలుపు ఎలా నివారించాలి, భూమి కోతకు గురి కాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలని తదితర వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు రైతులు హాజరయ్యారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ప్రజా ప్రతినిధుల వినతులపై చిన్నచూపేలా...?

### అసెంబ్లీలో వైద్య ఆరోగ్యశాఖను నిలదీసిన ప్రభుత్వ విప్ కాలవ



అసెంబ్లీలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, మార్చి 19 ప్రభాతవార్త:

వెనుకపడ్డ ప్రాంతాల సమస్యలపై ప్రజా ప్రతినిధులు సమర్పించే వినతుల పై చిన్నచూపు సరికాదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖకు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హితవు ఫలికారు. అసెంబ్లీలో బుధవారం ఆయన రాయదుర్గం ప్రభుత్వ వైద్యశాలలో వైద్యసేవలు, మౌళిక వసతుల కల్పనపై సంబంధిత యంత్రాంగం దృష్టికి ఎన్నిసార్లు తీసుకొచ్చినా స్పందన లేదని ఆరోపించారు. రాయదుర్గం పట్టణంలో పేరుకు పెద్ద ఆసుపత్రి ఉన్నా వైద్యసేవల కోసం పొరుగునున్న బళ్లారికి వెళ్లాల్సి రావడం ఎంతో అవమానంగా ఉందని ఆవేదన వ్యక్తపరిచారు.

గత టిడిపి ప్రభుత్వంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు పెద్ద మనసుతో 2018లో ఈ ప్రాంతంపై ఉన్న ప్రత్యేక అభిమా నతో 30పడకల ఆసుపత్రిని ఒకేసారి వంద పడకలకు పెంచుతూ ఆదేశాలు జారీ చేశారన్నారు. అప్పటి వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివా సులు సహకా రంతో కొత్త భవనాలు, మౌళిక వసతుల కల్పన జరిగినా వైద్యుల పోస్టుల భర్తీలో నేటికీ జాప్యం కొనసాగుతోందన్నారు. 22మంది వైద్యుల పోస్టులు మంజూరైనా 14 పోస్టులు నేటికి భర్తీ చేయలేదన్నారు. 8మందిలో ఇద్దరు అనధికార సెలవుపై వెళ్ళాగా, ఒకరు సస్పెండ్ అయ్యా రని, మరొకరు దీర్ఘకా ల సెలవులో ఉన్నారన్నారు. కేవలం నలుగురు మాత్రమే ప్రస్తు తం రాత్రి విధులు నిర్వహిస్తున్నా రన్నారు. అనుపత్రి భవనాల నిర్మాణ పనులు 95 శాతం పూర్తి అయ్యాయని, పెయింటింగ్, ఫర్ని చర్ ఏర్పాటు చేస్తే త్వరగా ప్రారం బిచవచ్చన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ఆరోగ్య రంగం మరింత విస్తరస్తోందని, ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొన్నా రన్నారు. కారణాలు ఏవై నా క్షేత్రస్థాయిలో ఈ రంగం మెరుగు పర్చుకోవా ల్సింది చాలా ఉందన్నారు. వైద్య పోస్టుల భర్తీ కొరుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి, సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతులు సమర్పించినా చర్యలు తీసుకోలే దని ఆరోపించారు. వెనుకపడ్డ ప్రాంతాలపై ఇప్పటికైనా శ్రద్ధ చూపాలని సభ మూలంగా ఆశా ఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతనిధులు ఇచ్చిన వినతులపై స్పందిస్తే సంతోషపడతామన్నారు.

## 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలి

### ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్లు అన్ని పనిచేయాలి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం కలెక్టరేట్ మార్చి 19 ప్రభాతవార్త

క్షేత్రస్థాయిలో 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్లు, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలపై డిపిఓ, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, డిఎల్డిఓలు, ఇతర క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్లకు సంబంధించి జిల్లాలో ఇంకా 56 చోట్ల పనిచేయడం లేదని, షెడ్లు పనిచేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇందులో వెంటనే పురోగతి తీసుకువచ్చేలా డిఎల్డిఓలు మానిటర్ చేయాలన్నారు. నియోజకవర్గ అధికారులతో ఎంపీడీవోలు సమన్వయం చేసుకొని పనిచేయని షెడ్లను పని చేసేలా చూడాలని, అన్నిచోట్ల చెత్త సేకరణ జరగాలని, అవసరమైన చోట క్లాత్ మిత్రులను తీసుకోవాలన్నారు. అన్ని షెడ్ల పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ, సెగ్రిగేషన్ చేయడం, వర్మీ బెడ్ ప్రిపరేషన్, ప్రొడక్షన్, సేల్ జరగాలన్నారు. అన్ని షెడ్లకు వాటర్ కనెక్షన్, రోడ్ కనెక్టివిటీ ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పంచాయతీ సిబ్బంది అన్ని చోట్ల ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ సేవలు జిల్లాలో సజావుగా అమలు అయ్యేలా చూడాలన్నారు. ప్రతికూల అభిప్రాయాలపై డేటా బేస్ ను తీసుకొని ఆయా శాఖల అధికారులు వ్యక్తిగతంగా ఫోన్ చేసి మాట్లాడాలన్నారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో శానిటేషన్, ఇతర అంశాలపై ప్రతిరోజు వివిధ శాఖలను ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ తనిఖీ చేయాలన్నారు. అక్కడ డాక్టర్, సిబ్బంది ప్రవర్తన బాగా లేకపోతే వారికి చెప్పాలన్నారు. పబ్లిక్ పర్ఫెక్షన్ కు సంబంధించిన రిపోర్టులను మానిటర్ చేస్తూ వ్యవస్థను సరిగా పెట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగరాజునాయుడు, జడ్పీ సీఈఓ రామ చంద్రారెడ్డి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ జిల్లా కోఆర్డినేటర్ ధనుంజయ్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశిస్తున్న దృశ్యం

## విజయవాడ దుర్గమ్మ ఖడ్గమాలార్చన సేవలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబం

### - కుమారుడు మణిహాస్ జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబ సభ్యులు



అమ్మవారి దర్శనం అనంతరం కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, మార్చి 19 ప్రభాతవార్త

విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఖడ్గమాలార్చన సేవలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి కుమారుడు దగ్గుపాటి మణిహాస్ జన్మదినం సందర్భంగా బుధవారం అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వెళ్ల... ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఖడ్గమాలార్చిన సేవలో పాల్గొన్నారు. వేద మంత్రాలతో ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబసభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం చల్లగా ఉంటుందని ఆయన ఆకాంక్షించారు..

## ప్రతి ఒక్కరూ స్వీయ రక్షణ నైపుణ్యాలను అలవర్చుకోవాలి

అనంతపురం కలెక్టరేట్ మార్చి 19 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మరియు అసిస్టెంట్ కలెక్టర్ వినూత్నంగా రూపొందించిన అనంత ఆత్మ రక్షణ కార్యక్రమం అనంతపురం జిల్లాలో జనవరి మూడో తారీఖున ప్రారంభమై ఫిబ్రవరి 28వ తారీకు వరకు నూరు విద్యాసంస్థలలో సుమారు 50,000 మంది బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ స్కిల్స్, సేఫ్టీ అవేర్నెస్, సైకలాజికల్ ఎంపవర్మెంట్, ఓపెన్ ఫోరం ద్వారా నైపుణ్యాలను అందించే కార్యక్రమం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తి కిషోర్ వికాసం 2 నిధులతో జిల్లాలోని అన్ని మండలాలు కవర్ అయ్యే విధంగా రూపొందించిన ఈ కార్యక్రమం ముగింపు కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మరియు అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న అధ్యక్షతన నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కొనసాగింపుగా సమగ్ర శిక్ష అభియాన్ వారు అనంత లక్ష్మరక్షణ పేరుతో 495 స్కూల్స్లో ఈ కార్యక్రమానికి కొనసాగింపుగా జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా అనంతపురం జిల్లాలో ని దాదాపు లక్షమంది బాలికలకు స్వీయ రక్షణ నైపుణ్యాలను అందించడం ఎంతో ఉపయుక్తమని అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న తెలిపారు. బాలికలు శారీరక దారుణ్యంతోపాటు మానసికంగా క్లిష్ట సమయాల్లో నిర్ణయాలు తీసుకోవడంలో ఈ కార్యక్రమం ఉపయోగపడు తుందని. జీవి తంలో అనుకున్న లక్ష్యాలను చేరుటలో ఈ కార్యక్రమం తోడ్పడుతుందని ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించి ప్రతి బాలికకు అందేలా స్వీయ రక్షణలో నైపుణ్యాలు ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం నాగమణి , డిప్యూటీ డైరెక్టర్ బీసీ వెల్ఫేర్ కుష్బూ కొఠారి, డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామాంజనేయులు, డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ రాధిక, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శైలజ, ఉరవకొండ సి డి పి ఓ బి. ఎన్ శ్రీదేవి. ఐసిడిఎస్ 11 మంది సిడిపిఓ లు, డిసిపిఓ మంజునాథ్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా సమన్వయకర్త కృష్ణమాచారి, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎంకటేశ్వరి, సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ సమితి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డొమెస్టిక్ వైలెన్స్ సెల్, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది. ఆర్డిటి మరియు రాజు బృందాలు, కరాటే మాస్టర్ మురళీకృష్ణ , కురుగుంట కేజీబీవీ విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏం మారుతి బాగున్నావా

### - ఆప్యాయంగా పలకరించిన వైఎస్ జగన్



వైఎస్ జగన్‌ను కలిసిన మారుతినాయుడు

అనంతపురం సిటీ, మార్చి 19 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్‌ఫార్టీ యు వజన విభాగం నాయకుడు మా రుతి నాయుడుని ఏం మారుతి భాగున్నావా అంటూ వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆప్యా యం గా పలకరించారు. మాజీ ము ఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్.జగన్‌ను తాడేపల్లి నివా సంలో యువజన విభాగం రాష్ట్ర నాయకులు మారుతినా యుడు బుధవారం కలిశారు. ఈ సంద ర్భంగా మారుతి నాయుడుని వైఎస్. జగన్ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్టతకు పని చేయాలని మారుతి నాయుడుకు వైఎస్.జగన్ సూచించగా ప్రతిపక్షంలో ఉన్నా తాము బెదరమని మరోమారు మిమ్మల్ని ముఖ్య మంత్రిగా చేసుకునే వరకు పోరాడుతామని వైఎస్.జగన్‌తో ఆయన పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా పలు అంశాలపై ఆయన చర్చించారు. మారుతి నాయుడుతో పాటు విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు నరేందర్‌రెడ్డి, యువజన విభాగం నాయకులు దిలీప్‌రెడ్డిలు సైతం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

### జెఎన్‌టియుఏ రిజిస్ట్రార్ కృష్ణయ్య



యోగా గురువులు, సభ్యులతో రిజిస్ట్రార్ కృష్ణయ్య

అనంతపురం సిటీ, మార్చి 19 ప్రభాతవార్త

యోగాతో మానసిక ప్రశాం తత చేకూరుతుందని జెఎన్‌ట ియుఏ రిజిస్ట్రార్ కృ ష్ణయ్య పేర్కొన్నారు. జెఎన్ టియుఏ ప్రాంగణంలో ఐదురోజులపా టు సిబ్బందికి యోగా శిక్షకులు రిత్‌దేవ్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన రీ ఇంటిగ్రేటెడ్ యోగా థెరఫీ క్యాంపులు బుధ వారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో జెఎన్‌టి యుఏ రిజిస్ట్రార్ కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఐదు రోజుల పాటు జెఎన్టుఇయుఏలో పని చేస్తున్న బోధన బోధనే తర సిబ్బంది కోసం నిర్వహించిన యోగా గ్యాంపులో ఉత్సా హంగా సిబ్బంది పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు రిత్‌దేవ్ గురూజీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పతాంజలి థెరఫీ ప్రతినిధులు రవి, శర్మ, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలి

### - పోలీసులు భక్తి భావంతో విధులు నిర్వహిస్తూ భక్తులతో మర్యాద పూర్వకంగా మెలగాలి - ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు - పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య స్వామివారి బ్రహ్మోత్సవాలు



సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్పీ రత్న



రథోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ



ఏర్పాట్లపై అధికారులతో అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ

కదిరి, మార్చి 19 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు భద్రతా పరమైన ఎలాంటి ఆటంకాలు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రత్న ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ నరసింహస్వామిని దర్శించుకున్నారు.

అనంతరం డిఎస్పీలు శివనారాయణస్వామి, విజయ్‌కుమార్, మహేష్, సిఐలు డివి.నారాయణరెడ్డి, నిరం జన్‌రెడ్డి, సురేంద్ర, సిబ్బందితో సమావేశమై సమీక్ష నిర్వహించారు. భద్రతా పరమైన ఎలాంటి ఆటంకాలు లేకుండా రథోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను పోలీసులు దృష్టిలో ఉంచుకుని రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. బందోబస్తు విధుల గురించి అధికారులకు జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం చేశారు.

బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా 15 రోజులపాటు జరుగుతున్నాయని, నేడు గురువారం రథోత్సవ వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో ఈ రథోత్సవానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాక, తమిలనాడు, కర్ణాటక నుంచి వేలాది మంది భక్తులు తరలి రానున్నారన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత పరమైన అన్ని ఏర్పాట్లు చేసి స్వామివారిని దర్శనం చేసుకుని క్షేమంగా తిరి వెళ్లేలా తగిన భద్రత కలిగించే బాధ్యత మనదే అన్నారు. రథోత్సవం సందర్భంగా అశేష జనవాహిని దేవుని దర్శనం సమయంలో తొక్కిసలాటి జరగకుండా అన్ని భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. సుమారు 700 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, ఇందులో ఆరు మంది డిఎస్పీలు, 20 మంది సిఐలు, 40 మంది ఎస్ఐలు, సుమారు 500 మంది సవిల్ పోలీసు సిబ్బందితో, 100 మంది స్పెషల్ పార్టీ ఆర్మ్ రిజర్వ్ పార్టీ, 90 మంది ఎపిఎస్‌పి పార్టీలతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అంతేకాక స్వామివారి రథోత్సవం దృష్ట్యా ఎలాంటి దొంగతనాలు జరగకుండా సత్యసాయి జిల్లా బార్డర్ జిల్లాలైన అన్నమయ్య, అనంతపురం, కడప, తిరుపతి, కర్నూల్, నంద్యాల జిల్లాలకు చెందిన సుమారు 60 మంది క్రైం పార్టీ పోలీసులు మఫ్టీలో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, పాల్గొన్నారు.

## అంకిత భావంతో విధులు నిర్వర్తించండి

### - జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

### - జెఎన్‌టియుఏలో పలువురికి పదోన్నతులు



పదోన్నతి పొందిన సిబ్బందితో విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, మార్చి 19 ప్రభాతవార్త

పదోన్నతులు పొందిన సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని జేఎన్‌టియుఏ వైస్ ఛాన్సలర్ సుదర్శన్‌రావు సూచించారు. జేఎన్‌టియు ఏలో పని చేస్తున్న పలువురు సిబ్బందికి విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య ఆదేశాలతో ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి పదోన్నతులను కల్పించారు. ఫిట్టర్, వెల్డర్‌గా పని చేస్తున్న కృష్ణకుమార్‌ను మేస్త్రీగా, రికార్డు అసిస్టెంట్‌గా పని చేస్తున్న హర్షవర్ధన్‌ను జూనియర్ అసిస్టెంట్‌గా, క్లీనర్‌గా పనిచేస్తున్న పవన్‌కుమార్‌ను స్టీవార్డుగా, ఆఫీస్ సబార్డినేటర్‌గా పని చేస్తున్న మారెన్నను రికార్డు అసిస్టెంట్‌గా, ఆఫీస్ సబార్డినేటర్‌గా పని చేస్తున్న నరసింహులును బ్లాక్‌స్మిత్‌గా, క్లీనర్‌గా పని చేస్తున్న గోపిని అసిస్టెంట్ కుక్‌గా పదోన్నతులు కల్పించారు. ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన సిబ్బంది విసి సుదర్శన్ రావును మర్యాద పూర్వకంగా కలవగా వారిని ఆయన అభినందించారు. అదే విధంగా పలువురు వారిని అభినందించారు.

## భూమి హక్కును సవరించండి

### - ఎమ్మెల్యే కాలవ



రాష్ట్ర రెవిన్యూ మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

డి. హిరేహాళ్ మార్చి : 19 ( ప్రభాతవార్త )

డి హీరేహల్ మండలం మలపనగుడి గ్రామ రైతుల సొంత భూములు అటవీ భూ ములుగా రెవిన్యూ రికార్డులో జరిగిన మార్పుల పొరపాటును సరిదిద్దాలని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్ ను ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కోరారు. అసెంబ్లీ భవనం లో ని మంత్రి ఛాంబర్లో బు ధవారం మంత్రికి కాలవ వినతిపత్రం సమర్పించారు. మలపనగుడి గ్రామ పరిధిలోని పలువురు రైతుల భూములు జగన్ హయాంలో జరిగిన భూ రీ సర్వే అనంతరం ఉమ్మడి ఎల్ పి నెంబర్ల తో పొరపాటున అటవిభూమిగా రికార్డ్ లో పేర్కొనడం జరిగిందన్నారు. భూ రికార్డులో సదరు భూమి వివరాలు రైతుల పేరుతో సవరించాలని ఎమ్మెల్యే కాలవ ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రిని కోరారు. కాలవ విజ్ఞప్తిపై మంత్రి వెంటనే స్పందిస్తూ... భూ సర్వే మరియు రెవిన్యూ ల్యాండ్ రికార్డ్స్ సంచాలకులు ప్రభాకర్ రెడ్డికి సవరణపై వెంటనే చర్య తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తో పాటు డి హీరెహాల్ మండల నాయకులు తెదేపా మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, తెదేపా మండల బూత్ కన్వీనర్ కాదలూరు మోహన రెడ్డి మంత్రిని కలిసి మలపనగుడి రైతుల సమస్యను వివరించారు.

## రూ.25 లక్షలతో జడ్పీ అతిథి గృహానికి మరమ్మతులు

### - జడ్పీ సిఇఓ రామచంద్రారెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 19 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ అతిథి గృహా ల మరమ్మత్తులను రూ. 25 లక్షల అంచనా వ్యయంతో మరమ్మత్తులు చేపట్టనున్నట్లు జడ్పీ సిఇఓ రామచంద్రారెడ్డి పేర్కొ న్నారు. ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో నిరుప యోగంగా ఉన్న జిల్లా పరిషత్ అతిథి గృహాలను మరమ్మత్తు చేయించి వినియోగంలోకి తీసుకురా వాలని జడ్పీటిసిలు కోరగా త్వరితగతిన నిధులను మంజూరు చేయించి పను లు చేపట్టాలని జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ ఆదేశించారు. దీంతో ఇంజి నీరింగ్ అధికారులతో మరమ్మత్తులకు అంచనాలు తయారు చేయగా రూ.25 లక్షలతో అంచనాలను రూపొందించారని జడ్పీ సిఇఓ రామ చంద్రారెడ్డి తెలిపారు. త్వరలోనే పనులను ప్రారంభించి జడ్పీ అతిథి గృహాలను వినియోగంలోకి తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు.



జడ్పీ అతిథి గృహం

## ప్రీమియం లిక్కర్ దుకాణానికి దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం వైద్యం మార్చి 19 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో ప్రీమియం మద్యం దుకాణం ఏర్పాటు చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి బి రామ్ మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

15 లక్షల నాన్ రిఫైనబుల్ అప్లికేషన్ ఫీజు చెల్లించాలని, కనీసం 4000 చదరపు అడుగుల బిల్డింగ్ ప్లాన్, మూడు సంవత్సరాల ఐటీ రిటర్న్స్ ,ఆధార్, పాన్ కార్డ్ ను అప్లికేషన్ కు జత చేసి ఏదేని ఎక్సైజ్ స్టేషన్ లో కానీ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో కానీ ఈనెల 26వ తేదీలోగా అందజేయాలని ఆయన సూచించారు